నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
02.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
24 జనవరి 2024
పేజీలు 8

కంటోన్మెంట్‌కు అవార్డు

కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ డిసెంబర్ 15న ప్రకటించిన స్వచ్ఛ ఛావణి అవార్డుల్లో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ముందు వరుసలో నిలిచింది. అవార్డ్స్ ఫర్ ఎక్సలెన్స్ 2023లో పరిశుభ్రతలో కంటోన్మెంట్లలో సికింద్రాబాద్‌కు ఏ కేటగిరీ అవార్డు దక్కింది. బీ కేటగిరీలో థామస్ మౌంట్ కమ్ పల్లవరం, సీ కేటగిరీలో జుటోగ్ కంటోన్మెంట్ నిలిచాయి.

క్రెడిట్ గ్యారంటీ ఫండ్ పథకాన్ని దేని కోసం ప్రవేశపెట్టారు?

1. కింది వాటిని జతపర్చండి.
   ఎ. IDRA Act 1. 1951
   బి. MRTP Act 2. 1967
   సి. పోటీ (కాంపిటీషన్) చట్టం 3. 2002
   డి. SEZ చట్టం 4. 2005
   1) ఎ-2, బి-1, సి-3, డి-4
   2) ఎ-1, బి-2, సి-3, డి-4
   3) ఎ-1, బి-2, సి-4, డి-3
   4) ఎ-1, బి-3, సి-2, డి-4

2. కింది వాటిని జతపర్చండి.
   ఎ. I.F.C.I 1. 1948
   బి. I.C.I.C.I 2. 1955
   సి. I.D.B.I 3. 1990
   డి. S.I.D.B.I 4. 1964
   1) ఎ-1, బి-2, సి-3, డి-4
   2) ఎ-1, బి-3, సి-2, డి-4
   3) ఎ-1, బి-2, సి-4, డి-3
   4) ఎ-1, బి-4, సి-3, డి-2

3. మేక్ ఇన్ ఇండియా కార్యక్రమాన్ని మోదీ ఎప్పుడు ప్రారంభించారు?
   1) 2014, జనవరి 26
   2) 2014, సెప్టెంబర్ 25
   3) 2014, ఆగస్టు 15
   4) 2015, ఏప్రిల్ 1

4. భారత ప్రభుత్వ పారిశ్రామిక విధాన తీర్మానం 1956లోని షెడ్యూల్ 'ఎ' లోని పరిశ్రమల కొత్త వర్గీకరణలోని పరిశ్రమల సంఖ్య?
   1) 8 2) 10 3) 12 4) 17

5. భారత ప్రభుత్వ పారిశ్రామిక విధానం ప్రకారం ప్రభుత్వ రంగానికి ప్రస్తుతం రెండు రంగాలు మాత్రమే రిజర్వ్ చేశారు. అవి ఏవి?
   1) విమానాలు, బొగ్గు
   2) బొగ్గు, పెట్రోలియం
   3) ఉక్కు, పెట్రోలియం
   4) అణుశక్తి, రైల్వే రంగం

6. ప్రతిపాదన (ఏ): 1991 పారిశ్రామిక సంస్కరణలు తప్పనిసరి లైసెన్సింగ్ విధానం నుంచి కొన్ని పరిశ్రమలకు విముక్తిని కల్పించాయి
   కారణం (ఆర్): ప్రస్తుతం, తప్పనిసరి లైసెన్సింగ్ విధానంలో 4 పరిశ్రమలు ఉన్నాయి
   1) ఏ, ఆర్ సరైనవి. ఏ ఆర్ కు సరైన వివరణ
   2) ఎ, ఆర్ సరైనవి. ఏ కు ఆర్ సరైన వివరణ కాదు
   3) ఏ సరైనది, ఆర్ తప్పు
   4) ఏ తప్పు, ఆర్ సరైనది

7. 1956 పారిశ్రామిక తీర్మానంలో సరైన అంశాలను గుర్తించండి?
   ఎ. ఈ తీర్మానాన్ని భారత ఆర్థిక రాజ్యాంగ తీర్మానం అని కూడా అంటారు
   బి. ఈ తీర్మానంలో పరిశ్రమలను మూడు రకాలుగా విభజించారు
   సి. ఈ తీర్మానంలో జాబితా-బి లోని పరిశ్రమల సంఖ్య 12
   డి. ఈ తీర్మానం ప్రభుత్వ రంగ విస్తరణకు, సామ్యవాదరీతి సమాజ స్థాపనకు దోహదపడే తీర్మానం
   1) ఎ, సి 2) బి, డి
   3) ఎ, సి, డి 4) ఎ, బి, సి, డి

8. కింది వాటిలో ఏ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థకు మహారత్న హోదా ఇచ్చారు?
   1) షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
   2) హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్
   3) ఆయిల్ ఇండియా లిమిటెడ్
   4) హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్

9. 1947-90 కాలంలో వస్త్రాల తయారీకి ప్రధాన కేంద్రంగా మారిన రాష్ట్రం?
   1) గోవా 2) మణిపూర్
   3) గుజరాత్ 4) అసోం

10. జాతీయ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల సంస్థ ఎక్కడ ఉంది?
   1) గువాహటి 2) న్యూఢిల్లీ
   3) హైదరాబాద్ 4) కోల్‌కతా

11. క్రెడిట్ గ్యారంటీ ఫండ్ పథకం 2000 ఆగస్టులో దేని కోసం ప్రవేశ పెట్టారు?
   1) పెద్ద పరిశ్రమల నిధి
   2) సూక్ష్మ, చిన్న పరిశ్రమల కోసం
   3) సూక్ష్మ, చిన్న పరిశ్రమల రుణ సహాయం
   4) వ్యవసాయదారులకు రుణం ఇవ్వడానికి

12. దేశంలోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల (ఎంఎస్ఎంఈ) కోసం కింది వాటిలో ఏ పోర్టల్ సింగిల్ విండో ఫిర్యాదుల పరిష్కార పోర్టల్‌గా పని చేస్తుంది?
   1) చాంపియన్స్ 2) ఉద్యం
   3) సమాధాన్ 4) ఉజ్వల

13. దేశంలోని ప్రత్యేక ఆర్థిక మండళ్ల (సెజ్) పరిపాలనా సెటప్‌నకు సంబంధించి కింది వాటిని పరిగణించండి?
   ఎ. బోర్డ్ ఆఫ్ అప్రూవల్ అనేది అపెక్స్ బాడీ. దీని అధిపతిగా భారత ప్రభుత్వ వాణిజ్య శాఖ సెక్రటరీ ఉంటారు
   బి. ప్రతి జోన్‌కు భారత ప్రభుత్వ వాణిజ్య శాఖ జాయింట్ సెక్రటరీ నేతృత్వం వహిస్తారు. అప్రూవల్ కమిటీకి ఎక్స్ అఫీషియో చైర్‌పర్సన్‌గా ఉంటారు
   సి. జోన్ స్థాయిలోని అప్రూవల్ కమిటీ సెజ్‌లోని యూనిట్లను ఆమోదించే అంశాలను చూస్తుంది
   1) ఎ, బి, సి 2) ఎ, బి
   3) ఎ, సి 4) బి, సి

14. పెట్టుబడుల ఉపసంహరణకు సంబంధించి విధి విధానాలు సూచించడానికి 1992లో ఏర్పాటు చేసిన కమిషన్?
   1) అబిద్ హుస్సేన్ కమిషన్
   2) రంగరాజన్ కమిషన్
   3) నరసింహం కమిషన్
   4) శివరామన్ కమిషన్

15. ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి ఉద్దేశించిన స్టాండప్ పథకాన్ని ప్రధాని ఎప్పుడు ప్రారంభించారు?
   1) 2016, జనవరి 5
   2) 2016, జనవరి 10
   3) 2015, జనవరి 15
   4) 2016, జనవరి 16

16. SICA చట్టం అంశాల్లో సరైనవి గుర్తించండి?
   ఎ. ఈ చట్టాన్ని తివారీ కమిటీ సూచన మేరకు ప్రవేశ పెట్టారు
   బి. ఈ చట్టాన్ని 1985లో చేశారు
   సి. ప్రస్తుతం ఈ చట్టం రద్దయ్యింది
   1) ఎ, బి, సి 2) ఎ, బి
   3) ఎ, సి 4) బి, సి

17. గోల్డెన్ షేక్‌హ్యాండ్‌కు సంబంధించింది?
   1) విదేశీ కంపెనీల ఆహ్వానం
   2) ప్రభుత్వ సంస్థలో ప్రైవేట్ పెట్టుబడుల ఆహ్వానం
   3) స్వచ్ఛంద పదవీ విరమణ
   4) సంస్థలను ఉమ్మడి రంగంలో స్థాపించడం

18. భారత ఆర్థిక సర్వే-2022-23 ప్రకారం కింది వాటిలో సరైనవి గుర్తించండి.
   ఎ. భారతదేశం ఫార్మా ఉత్పత్తుల ఉత్పత్తిలో ప్రపంచవ్యాప్తంగా 3వ స్థానంలో ఉంది
   బి. భారతదేశం ఆటోమొబైల్ మార్కెట్‌లో ప్రపంచవ్యాప్తంగా 3వ స్థానంలో ఉంది
   సి. భారతదేశం ఉక్కు ఉత్పత్తిలో ప్రపంచ వ్యాప్తంగా 3వ స్థానంలో ఉంది
   1) ఎ, బి, సి 2) బి, సి
   3) ఎ, బి 4) ఎ, సి

19. మేక్ ఇన్ ఇండియా పథకంలో సరైనవి గుర్తించండి?
   ఎ. ఈ పథకాన్ని 2015లో ప్రారంభించారు
   బి. భారతదేశాన్ని ఒక తయారీ, నమూనా, నవకల్పనల ప్రపంచ కేంద్రంగా అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమ లక్ష్యం
   సి. ఈ కార్యక్రమం నాలుగు మూల స్తంభాలపై ఆధారపడి ఉంది
   డి. మేక్ ఇన్ ఇండియా-2.0లో 27 రంగాలపై దృష్టి సారిస్తుంది
   1) ఎ, బి, సి, డి 2) ఎ, సి, డి
   3) బి, సి, డి 4) ఎ, డి

20. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి అనుమతి ఇచ్చిన ఏకైక NIMZ ఏ జిల్లాలో ఉంది?
   1) సంగారెడ్డి 2) మెదక్
   3) వికారాబాద్ 4) రంగారెడ్డి

21. జతపర్చండి.
   ఎ. ఇనుము, ఉక్కు పరిశ్రమ 1. పెరంబూర్
   బి. జనపనార పరిశ్రమ 2. జమ్‌షెడ్‌పూర్
   సి. చమురు శుద్ధి కర్మాగారం 3. కలకత్తా
   డి. సమగ్ర రైలు బోగీ తయారీ 4. బరౌనీ
   1) ఎ-1, బి-2, సి-3, డి-4
   2) ఎ-2, బి-3, సి-1, డి-4
   3) ఎ-2, బి-3, సి-4, డి-1
   4) ఎ-2, బి-4, సి-1, డి-3

22. ఎమర్జెన్సీ క్రెడిట్ లింక్ గ్యారంటీ స్కీమ్‌లో సరైన అంశాలను గుర్తించండి?
   ఎ. ఈ పథకాన్ని 2020లో ప్రవేశ పెట్టారు
   బి. ఈ పథకం ద్వారా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల రంగానికి రుణాలు ఇస్తుంది
   సి. ఈ పథకం 2023లో కూడా కొనసాగింది
   1) బి, సి 2) ఎ, సి
   3) ఎ, బి, సి 4) ఎ, బి

23. భారతదేశ ఆర్థిక సర్వే 2022-23 ప్రకారం భారత ఆర్థిక వ్యవస్థలో పరిశ్రమల రంగాల సగటున జీడీపీలో ఎంత శాతం ఉంది?
   1) 30 2) 31 3) 32 4) 33

24. భారతదేశ ఆర్థిక సర్వే 2022-23 ప్రకారం పరిశ్రమల రంగంలో ఉపాధి పొందుతున్నవారు?
   1) 12.1 కోట్లు 2) 13.1 కోట్లు
   3) 11.1 కోట్లు 4) 14.1 కోట్లు

25. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల్లో (ఎంఎస్ఎంఈలు) సరైన అంశాలను గుర్తించండి?
   ఎ. ఎంఎస్ఎంఈ రిజిస్ట్రేషన్ కోసం ఉద్యం పోర్టల్‌ను ప్రారంభించారు
   బి. ఎంఎస్ఎంఈ రంగానికి చెల్లించాల్సిన బకాయిలను పర్యవేక్షించడానికి సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి చట్టం కింద సమాధాన్ పోర్టల్‌ను ఏర్పాటు చేశారు
   సి. ఎంఎస్ఎంఈడీ చట్టాన్ని 2006లో చేశారు. 2020లో ఎంఎస్ఎంఈల పెట్టుబడుల నిర్వచనం మార్పు చేశారు
   1) ఎ, బి 2) బి, సి
   3) ఎ, సి 4) ఎ, బి, సి

26. ఏ పంచవర్ష ప్రణాళికలో భారీ పరిశ్రమలకు అత్యధిక పెట్టుబడి కేటాయింపు జరిగింది?
   1) రెండో 2) ఐదో 3) ఆరో 4) నాలుగో

27. కింది వాటిలో సరైనవి గుర్తించండి?
   ఎ. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను విడుదల చేసేది ప్రపంచ బ్యాంకు
   బి. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ర్యాంకింగ్ ప్రకారం 2020లో భారతదేశ ర్యాంక్ 63
   1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

28. జాతీయ తయారీ విధానం 2011 ప్రకారం 2022 నాటికి తయారీ రంగంలో ఎన్ని అదనపు ఉద్యోగాలు సృష్టించాలి?
   1) 200 మిలియన్లు 2) 100 మిలియన్లు
   3) 75 మిలియన్లు 4) 50 మిలియన్లు

29. బీఐఎఫ్ఆర్ దేనికి సంబంధించింది?
   1) చిన్న పరిశ్రమలు
   2) ఖాయిలా పరిశ్రమలు
   3) గ్రామీణ పరిశ్రమలు
   4) ప్రభుత్వ రంగ సంస్థలు

30. పరిశ్రమలు, జిల్లాలను జతపర్చండి?
   ఎ. హెచ్ఎంటీ 1. మేడ్చల్ మల్కాజిగిరి
   బి. భెల్ (బీహెచ్ఈఎల్) 2. సంగారెడ్డి
   సి. హెచ్‌సీఎల్ 3. హైదరాబాద్
   1) ఎ-2, బి-1, సి-3
   2) ఎ-3, బి-2, సి-1
   3) ఎ-2, బి-3, సి-1
   4) ఎ-1, బి-2, సి-3

31. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) గురించి సరైన వాక్యాలను గుర్తించండి.
   ఎ. ఈ కంపెనీ మొదటి పేరు హైదరాబాద్ దక్కన్
   బి. దీని ప్రధాన కార్యాలయం- కొత్తగూడెం
   సి. దీనిలో కేంద్ర వాటా 49 శాతం, రాష్ట్ర ప్రభుత్వ వాటా 51 శాతం
   డి. మినీరత్న హోదా పొందిన సంవత్సరం 2006
   1) ఎ, డి 2) ఎ, బి
   3) ఎ, సి, డి 4) ఎ, బి, సి, డి

32. కింది పరిశ్రమల్లో ఏది తప్పనిసరి లైసెన్సింగ్ నుంచి మినహాయించబడలేదు?
   1) సిగరెట్ పరిశ్రమ
   2) గాజు పరిశ్రమ
   3) కాగిత పరిశ్రమ
   4) పెయింట్, అనుబంధ వస్తువులు

33. 2021, జనవరి 15 నాటికి ప్రభుత్వ రంగ సంస్థల సంఖ్య 366 ఉన్నాయి. మొదటి ప్రణాళిక ప్రారంభం నాటికి ఎన్ని ప్రభుత్వ రంగ సంస్థలు ఉన్నాయి?
   1) 3 2) 4 3) 5 4) 6

34. కింది వాటిలో సరైన అంశాలను గుర్తించండి?
   ఎ. దేశంలో పెట్టుబడుల ఉపసంహరణ 1991లో ప్రారంభం
   బి. పెట్టుబడుల ఉపసంహరణపై 1992లో సీ రంగరాజన్ కమిటీ అధ్యయనం చేసింది
   సి. పెట్టుబడి ఉపసంహరణ శాఖా మంత్రిగా ఉన్న మొదటి, చివరి మంత్రి అరుణ్ శౌరీ
   1) ఎ, బి 2) బి, సి
   3) ఎ, సి 4) ఎ, బి, సి

35. కింది పరిశ్రమలో టెలిఫోన్లు, కంప్యూటర్లు, మొబైల్ ఫోన్లను తయారు చేస్తుంది?
   1) ఆటోమొబైల్ 2) ఎలక్ట్రానిక్
   3) సమాచార సాంకేతికత
   4) విద్యుత్

36. కింది పరిశ్రమల్లో ఏది/ఏవి వ్యవసాయాధారిత పరిశ్రమ కాదు?
   1) వస్త్ర పరిశ్రమ
   2) పంచదార పరిశ్రమ
   3) పేపర్ పరిశ్రమ
   4) ఆటోమొబైల్ పరిశ్రమ

37. జంషెడ్‌జీ టాటా....
   1) భారతదేశ పరిశ్రమల పితామహుడు
   2) భారతదేశ ఉక్కు మనిషి
   3) భారతదేశ వైద్యశాస్త్ర పితామహుడు
   4) భారతదేశ జర్నలిజం పితామహుడు

సమాధానాలు

1-2,	2-3,	3-2,	4-4,
5-4,	6-1,	7-4,	8-2,
9-3,	10-3,	11-3,	12-1,
13-3,	14-2,	15-4,	16-1,
17-3,	18-1,	19-3,	20-1,
21-3,	22-3,	23-2,	24-1,
25-4,	26-2,	27-3,	28-2,
29-2,	30-4,	31-4,	32-1,
33-3,	34-4,	35-2,	36-4,
37-1.			

పన్నాల శ్రవణ్ కుమార్
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్